## 80. (371)

"ఈ నామముననే రక్షణ పొందవలెను"

అపో.కార్య 4:12

1. ఆకాశము భువిలో నెల్ల యేసు ఉన్నతుడు
మనుజులు దూతలు దయ్యాలు యేసుకు మ్రొక్కెదరు

పల్లవి: నే నమ్ముదు - నే నమ్ముదు యేసు నాకై మరణించెనని
పాపంబు పోవ సిలువలో రక్తము చిందెను

2. రక్షకుడు ప్రాణము బెట్టినది నా కొరకే
వేరేమి వాగ్వాదంబులు అక్కరయే లేదు ॥నే॥

3. ప్రతి పాపి భయమంతయు తీర్చు నామమిదే
నరకదండన యంతయు తొలగించు నామము ॥నే॥

4. పాప సంకెళ్ళు అన్నియు విడగొట్టును యేసు
సాతానుని వాని తలను యేసు చితుక గొట్టెన్ ॥నే॥

5. పాపంబులో మరణించెడి వారికి ప్రాణమిడున్
బలహీనమైన ఆత్మలకు శక్తి నిచ్చున్ యేసు ॥నే॥